ప్రజల మాట ప్రగతి బాట

# శేరిలింగంపల్లి
నియోజకవర్గం

## కారు గుర్తుకు ఓటేద్దాం.. గాంధీని గెలిపిద్దాం

• ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సతీమణి శ్యామలదేవి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి శ్యామలదేవి, కార్పొరేటర్ మంజులారెడ్డి

కొండాపూర్/మియాపూర్, అక్టోబర్ 29 : కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో గెలిపిద్దామంటూ ఎమ్మెల్యే గాంధీ సతీమణి శ్యామలదేవి ప్రజలకు పిలుపునిచ్చారు. చందానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ మంజులా రఘునాథరెడ్డితో కలిసి ఆమె ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్ష నాయకుల కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, మంచి చేసినోళ్ళు, భవిష్యత్‌లో అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడే వాళ్లెవరో వారికి తెలుసునని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న అరెకపూడి గాంధీని మూడోసారి గెలిపించాలని కోరారు. ఎన్నికలు రాగానే ఓట్ల కోసం టూరిస్టుల్లాగా లీడర్లు వస్తున్నారని వారికి ఓటుతో సరైన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ చందానగర్ డివిజన్ అధ్యక్షుడు రఘునాథరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

**మహిళా పక్షపాతి సీఎం కేసీఆర్..**

సీఎం కేసీఆర్ మహిళా పక్షపాతి అని, వారి సంక్షేమం కోసం విశేష కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ గాంధీ సతీమణి అరెకపూడి శ్యామలదేవి, కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి మద్దతుగా హైదర్‌నగర్ డివిజన్ మిత్ర హిల్స్‌లో ఆదివారం ఎన్నికల వారు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం వేలాది కోట్ల నిధులను వెచ్చించటంతోపాటు నిత్యం అందుబాటులో ఉండి సేవలను అందించిన బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి అధిక మెజార్టీని అందించాలని శ్యామలదేవి ప్రజలను కోరారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ నేతలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

## అరెకపూడి గాంధీకే మా మద్దతు..

• సాయినగర్ వెస్ట్ వాసుల తీర్మానం



ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని సాయినగర్ వెస్ట్ కాలనీ వాసులు బీఆర్ఎస్ అభ్యర్థి, విప్ అరెకపూడి గాంధీకి ఎన్నికల్లో తమ మద్దతును ప్రకటించారు. డివిజన్‌తో పాటు కాలనీ అభివృద్ధికి విప్ గాంధీ పాటుపడ్డారని మద్దతు ప్రకటించారు. ఎన్నికల్లో గాంధీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సహకరిస్తామని లిఖిత పూర్వక లేఖను కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్‌కు ఆదివారం ఆయన కార్యాలయంలో కాలనీ ప్రతినిధులు అందజేశారు. కాలనీ వాసులు సంతోష్, సుబ్బారావు, నర్సయ్య, రాజేశ్వర్‌రావు, చంద్రపాల్, ప్రవీణ్, మహేశ్, పార్టీ నేతలు పాల్గొన్నారు.
– మియాపూర్, అక్టోబరు 29

## అలరించిన భరతనాట్య ప్రదర్శనలు



వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో కళాకారుల నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. – కొండాపూర్, అక్టోబర్ 29

# అత్యధిక మెజార్టీతో గెలిపించండి

• ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ • పలుచోట్ల బీఆర్ఎస్ శ్రేణులు, కాలనీల వాసులతో ఆత్మీయ సమ్మేళనాలు



మాదాపూర్ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ



నలగండ్ల లక్ష్మీవిహార్ ఫేజ్-1 కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మాదాపూర్, అక్టోబర్ 29: మాదాపూర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ ఆదివారం కాలనీ వాసులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని, రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మరింత బాధ్యతతో పార్టీని బలోపేతం చేసి ముందుకు తీసుకువెళ్తానని అన్నారు. నియోజకవర్గాన్ని ఇప్పటి వరకు రూ. 9 వేల కోట్లతో అభివృద్ధి చేశామని, అందరి ఆశీస్సులు, సహకారంతో వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిచి మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణ సాధనకు ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. మహిళలు, మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ మాత్రమేనన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలను చూసి ఇతర రాష్ట్ర నేతలు సైతం తమ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారన్నారు. శేరిలింగంపల్లిలో ఫ్లైఓవర్లు, అండర్‌బ్రిడ్జిలు, కొత్త రోడ్లు వేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

**శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తాం..**

వచ్చే ఎన్నికల్లో మా పూర్తి స్థాయి మద్దతు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీకేనని మాదాపూర్‌లోని పలు కాలనీ వాసులు పేర్కొన్నారు. గాంధీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌దే విజయమని, కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలకు ప్రజలు ఆకర్శితులవుతున్నారన్నారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**అభివృద్ధికి చిరునామా శేరిలింగంపల్లి : ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ**

శేరిలింగంపల్లి : అభివృద్ధికి చిరునామాగా శేరిలింగంపల్లిని తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్ గాంధీ అన్నారు. నలగండ్ల లక్ష్మీవిహార్ ఫేజ్-1 కాలనీ, నానక్‌రాంగూడ ట్రెండ్‌సెట్ టవర్స్ గేటెడ్ కమ్యూనిటీ కాలనీల్లో ఆదివారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పర్యటించారు. కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులతో సమావేశమయ్యారు. మరోసారి గెలిపిస్తే శేరిలింగంపల్లిలో మరింత అభివృద్ధి చేసి చూపెడతానని గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లిలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గణేశ్ ముదిరాజ్, చెన్నం రాజు ముదిరాజ్, ఎం. సత్యనారాయణ, దాసరి గోపి, ప్రసాద్, మల్లేశ్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో మహిళా సంక్షేమానికి పెద్దపీట

• గోపన్‌పల్లిలో మహిళా నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా

శేరిలింగంపల్లి/మియాపూర్, అక్టోబర్ 29 : మహిళా సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మరోసారి ఎమ్మెల్యేగా అరెకపూడి గాంధీ గెలిపించుకొని సత్తాచాటాలని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. శనివారం రాత్రి గోపన్‌పల్లిలో గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ మహిళా నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. వచ్చే



కాలనీలవాసులతో సమావేశమైన కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్



గోపన్‌పల్లిలో బీఆర్ఎస్ మహిళా నాయకుల సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. డివిజన్‌లో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ తీసుకెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీని గెలిపించుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ గచ్చిబౌలి డివిజన్ మహిళా నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం..: కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ, ఉజ్జయిని మహంకాళీనగర్ అసోసియేషన్ వాసులతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ అధిక ప్రాధాన్యతనిచ్చారని, రూ. 100 కోట్లకు పైగా నిధులను వెచ్చించి మౌలిక వసతులను కల్పించారన్నారు. గాంధీని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, ఆయా కాలనీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**
**LOST OF DOCUMENT**

General public are hereby informed that my client **DOSADA RAVIKANTH REDDY, S/o. LATE D. PENTA REDDY,** aged about 53 years, R/o. 15-15- 150, Sudharshan Nagar Colony, Serilingampally Mandal, Rangareddy District, Telangana State, he have lost his original Link Document No. 8200/1991 dated: 24/09/1991 registered at R.O. Rangareddy, for Plot No. 150, Admeasuring 222 Square Yards in Sy. No. 88/1 & 89/1, situated at Sudharshan Nagar Colony, Serilingampally Village & Mandal, Rangareddy District, Telangana State, while he travelling from His residence to Gachibowli. The document was misplaced at Gachibowli on 15/09/2023. He searched the surrounding but not found.
If anyone finds the above document should please contact the undersigned within 4 days from the date of publication of this notice.
Date: 29/ 10/2023

**Sd/- N. NARSIMULU,**
M.Com, L.L.B., Advocate
Chandanagar, Hyderabad -50.
Mobile No: 9393936303

# మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మాదాపూర్, అక్టోబర్ 29: మహిళలు స్వశక్తితో ఎదుగాలని హైకోర్టు న్యాయమూర్తి ప్రియదర్శిని అన్నారు. మాదాపూర్ డివిజన్ వసంత సిటీ క్లబ్ హౌజ్‌లో కోవె తెలంగాణ ఛాంబర్స్ ఆధ్వర్యంలో కోవె హత్ పేరుతో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా 50 శాతం మహిళలు స్వతహాగా వ్యాపార రంగంలో రాణిస్తున్నారని, 10 శాతం మంది గృహిణులుగా వారి పిల్లల మంచి చెడు చూసుకుంటున్నారన్నారు. నేటి సమాజంలో మహిళలు, పురుషులతో సమానంగా అనేక రంగాల్లో పోటీ పడుతున్నట్లు చెప్పారు. పురుషులతో పోల్చితే మహిళల కొరకు అనేక చట్టాలను రాజ్యాంగం తీసుకువచ్చిందని, మహిళలు తమకు జరుగుతున్న అన్యాయాలు, వరకట్నం, గృహ హింస వంటి వాటిపై చట్టాలను అవగాహన చేసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా మహిళలు సొంత నిర్ణయాలతో సాధికారతను సాధించాలన్నారు.

పలువురు మహిళలు స్వయంగా తయారు చేసిన వ్యాపార



కోవె హత్‌లో సభ్యులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి ప్రియదర్శిని

ఉత్పత్తులను స్టాల్స్‌లో ఏర్పాటు చేయగా ఆమె వాటిని తిలకించారు. చేనేత వస్త్రాలు, జ్యువెలరీ ఉత్పత్తులు, తినుబండారాలు, హ్యాండ్ మేడ్ ఉత్పత్తులు, పచ్చళ్ల స్టాల్స్‌లో ప్రదర్శించారు. కార్యక్రమంలో కోవె తెలంగాణ ఛాంబర్ అధ్యక్షురాలు చేతన్ జైన్, వైస్ ప్రెసిడెంట్ కల్పన రావు, సెక్రటరీ నీరజ గౌడ వర్ధి, ట్రెజరర్ నిషా అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.